క్లుప్తంగా

జేవీఆర్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

సత్తుపల్లి: సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.గోపి తెలిపారు. డిగ్రీలో బీఏ, బీజెడ్సీ గ్రూపుల్లో చేరదలచిన విద్యార్థులు సంబంధిత సర్టిఫికెట్లతో కళాశాలను సంప్రదించాలని తెలిపారు.

పొలాల్లోకి దూసుకెళ్లిన కారు..

మధిర: మండలంలోని వంగవీడు వద్ద మంగళవారం కారు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. కారులో ఉన్న వారెవరికీ కాకపోవడంతో ప్రమాదం తప్పినట్లయింది. ఘటనాస్థలాన్ని మధిర రూరల్ పోలీసులు పరిశీలించారు.

తహసీల్దార్‌కు వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

తల్లాడ: రైతాంగం సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ సురేష్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ.. యూరియా పంపిణీలో రైతులకు బయోమెట్రిక్ విధానాన్ని రద్దు చేసి ఓటీపీ ద్వారా అందించాలన్నారు. భూ భారతిలో పెండింగ్‌లో భూములన్నింటికీ పట్టాలందజేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్.మోహన్‌రావు, కళ్యాణపు కృష్ణయ్య, చల్లా నాగేశ్వర్‌రావు, గుంటుపల్లి వెంకటయ్య, మదు, కొల్లి కిషోర్ పాల్గొన్నారు.

పోచమ్మతల్లికి బోనాలు



బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

సత్తుపల్లిటౌన్: మేళతాళాలు.. శివసత్తుల నృత్యాలు.. పోచమ్మతల్లికి బోనాలతో ఘనంగా నైవేద్యం సమర్పించారు. సత్తుపల్లి సింగరేణి పీవీ నర్సింహారావు కాలనీలో ప్రతిష్ఠించిన పోచమ్మ అమ్మవారికి కాలనీలో మహిళలు, ఉద్యోగులు ఇంటింటి నుంచి బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం కోళ్లు, మేకలతో అమ్మవారికి మొక్కులు చెల్లించారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్, సింగరేణి అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆనంద్ బాబు, చెన్నారావు, శ్రీనివాసరావు, సింగరేణి ఉద్యోగులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘించొద్దు..



డీజే నిర్వాహకులకు సూచనలు చేస్తున్న ఎస్సై వెంకటకృష్ణ

తల్లాడ: డీజే నిర్వాహకులు శబ్దకాలుష్యాన్ని నివారించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తల్లాడ ఎస్సై ఎన్.వెంకటకృష్ణ అన్నారు. మంగళవారం తల్లాడలో డిజే యజమానులతో సమావేశమై మాట్లాడుతూ.. నిర్వాహకులు రానున్న గణేష్ ఉత్సవాల్లో , శుభకార్యాల్లో, మతపరమైన ఊరేగింపుల్లో మైకుల మినహా శబ్దకాలుష్య వాడాకాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు. డీజేల వల్ల పెరిగే శబ్ద కాలుష్యం వల్ల వృద్ధులు, పిల్లలపై ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు.

విద్యార్థులకు డైరీల పంపిణీ

మధిర: మధిర మండలం మాటూరు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు మంగళవారం డైరీలు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం చెరుపల్లి శ్రీహరి మాట్లాడుతూ మేడిశెట్టి నాగేశ్వరరావు, కొట్టే రాంబాబు చొరవ, మాటూరు పుష్ప ఆర్థిక సహకారంతో డైరీలు అందజేశామని తెలిపారు. గ్రామస్తుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని వెల్లడించారు. మాజీ ఎంపీటీసీ అడపాల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ మేడిశెట్టి నాగేశ్వరరావుతో పాటు కొట్టే రాంబాబు, కోలా శ్రీహరి, పల్లపాటి కోటేశ్వరరావు, పడిగల నాగరాజు, వెంకయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురుకులం.. ఫలితాల్లో ఆదర్శం

- పదిలో, ఇంటర్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకులు
- జిల్లాలో పీఎంశ్రీ కింద ఎంపిక



ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతి ఇస్తున్న మధుసూదన్ (ఫైల్)



ఏన్కూరు గురుకుల విద్యాలయం

ఏన్కూరు: మండల కేంద్రంలోని గురుకుల విద్యాలయంలో సీటు కోసం విద్యార్థులు పోటీ పడుతుంటారు. ఈ గురుకులంలో చదివిన విద్యార్థులు పది, ఇంటర్ లలో ర్యాంక్‌లు సాధిస్తూ భావిభారత పౌరులుగా నిలుస్తున్నారు. ఈ గురుకులంలో చదివిన పూర్వ విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు, ఐపీఎస్‌లు, ఐఏఎస్‌లు, విదేశాల్లో సాఫ్ట్‌వేర్‌లు, పారిశ్రామిక వేత్తలు ఎదిగి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.

గురుకులం వివరాలిలా..

1983లో గురుకుల విద్యాలయాన్ని ఏన్కూరులో ప్రారంభించి.. ఐదు నుంచి ఎనిమిది తరగతులు ప్రారంభించారు. 1985– 2025 వరకు పదో తరగతి 40 బ్యాచ్‌లు పూర్తి చేయగా.. 38సార్లు నూరు శాతం ఫలితాలు సాధించారు. రెండుసార్లు లాటరీ విధానంతో విద్యార్థులను ఎంపిక చేయడంతో నూరుశాతం ఫలితాలు సాధించారు. ప్రస్తుతం గురుకులంలో మొత్తం 480మంది విద్యార్థులు చదువుతున్నారు. అదే విధంగా 2017లో అప్‌గ్రేడ్ చేసి ఇంటర్‌ను ప్రవేశపెట్టారు. దీంతో పది ఫలితాలతో పాటు ఇంటర్‌లో కూడా నూరుశాతం ఫలితాలు సాధించడంతో పాటు ఫస్ట్, సెకండ్ ర్యాంక్‌లు సాధిస్తున్నారు.

పదిలో రాష్ట్రస్థాయి ర్యాంకులు..

1991–92లో పదో తరగతిలో 600 మార్కులకు 562 మార్కులు పి.నాగేశ్వరావు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలువగా.. యం.బాస్కర్ 3వ ర్యాంక్, 1996లో ఎస్‌కె కరిముల్లా 5వ స్థానం, 1999లో కె.సుందరయ్య 3వ స్థానం, 2005లో బి.సందీప్ 5వ స్థానం, బి.మధు 7వ స్థానంలో నిలిచారు.

విద్యతో పాటు క్రీడల్లోనూ..

ఈ గురుకులంలో విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా నేర్పిస్తున్నారు. కబడ్డీ, ఖోఖో, వాలిబాల్, అథ్లెటిక్స్ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారు. పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న బి.నరేష్ జాతీయస్థాయిలో షాట్‌పుట్ పోటీలకు ఎంపికయ్యాడు.

పీఎంశ్రీ గురుకులంగా ఎంపిక..

ప్రధానమంత్రి స్కీం ఫర్ రైసింగ్(పీఎంశ్రీ) క్రింద రాష్ట్రంలో జిల్లాకు ఒకటి చొప్పున కేటాయించగా.. ఖమ్మం జిల్లాలో ఏన్కూరు గురుకుల విద్యాలయం ఎంపిక చేయబడింది. పాఠశాలలో నిధుల సద్వినియోగం, అన్ని రకాల కార్యక్రమాలు అమలు, విద్యార్థుల సంఖ్య, ఫలితాలు, పాఠశాలల్లో వసతులు తదితర కార్యక్రమాల అమలును ప్రామాణికంగా తీసుకొని పీఎంశ్రీ క్రింద ఏన్కూరు గురుకుల విద్యాలయాన్ని ఎంపిక చేశారు.

పూర్వ విద్యార్థుల తోడ్పాటు..

ప్రారంభం నుంచే ఈ గురుకులంలో చదివిన విద్యార్థులు ఉన్నతస్థాయిలో స్థిరపడి.. గురుకుల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. వారంతా గురుకులంలో భోజనశాల, వేదిక, మినరల్ వాటర్‌ప్లాంట్, గ్రంథాలయం, బెంచ్‌లు, కుర్చీలు, పరుపులు, మంచాలు, పదిలో ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు అందిస్తు గురుకుల అభివృద్ధికి సహాయపడుతున్నారు.

సైంటిస్ట్ అవుతాను..



నేను ఏన్కూరు విద్యాలయంలో ఇంటర్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. మాది కొణిజర్ల మండలంలోని తుమ్మలపల్లి గ్రామం. ఉపాధ్యాయుల తరగతులను శ్రద్ధగా విని ఫస్టియర్‌లో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్ సాధించాను. ద్వితీయ సంవత్సరంలో కూడా ర్యాంక్ సాధిస్తాను. సైంటిస్ట్ కావాలన్నది నా కోరిక.

– టీఎస్‌వీప శివరామ్, ఇంటర్ ద్వితీయ సంవత్సరం, ఎంపీసీ

ప్రత్యేక తరగతులు నిర్వహిస్తాం..



రాష్ట్రంలో ఏన్కూరు గురుకులానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ గురుకులంలో పది, ఇంటర్ చదివిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అనేక ర్యాంక్‌లు సాధించారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిది. మెరుగైన ఫలితాలకై వారం వారం, నెలవారి పరీక్షలు నిర్వహిస్తాం. గురుకులంలో ప్రహరీ, సరిపడ వసతిగృహాలు లేవు.

– తూడి శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్, ఏన్కూరు

ఈద్గాకు స్థలం కేటాయింపు



స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని ముస్లింలు ప్రార్థనలు నిర్వహించేందుకు గాను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్.. చెరువు బజార్‌లో ఉన్న ఎకరం స్థలాన్ని ఈద్గా కోసం కేటాయించారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, తహసీల్దార్ కేవీ శ్రీనివాస్.. ముస్లింలకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన ముస్లిం మత పెద్దలకు అప్పగించారు. దీంతో ముస్లింలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అద్దె భవనాల్లో కొనసాగుతున్న కార్యాలయాలు చెరువు బజార్ లోని ప్రభుత్వ భూమిలో నిర్మాణం చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏదునూరి సీతారాములు, శీలం వెంకటనర్సిరెడ్డి, వడ్డె నారాయణరావు, దాసరి దానియేలు, ముస్లిం మత పెద్దలు సోందు సాహెబ్, బాబూజానీ, కౌసర్, మీరా, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విజయ కళాశాలలో టాస్క్ శిక్షణ



విజయలో టాస్క్ శిక్షణకు హాజరైన విద్యార్థులు, అధ్యాపకులు (ఇన్‌సెట్) ప్రసంగిస్తున్న తమన్నా శ్వేత

కొణిజర్ల: మండలంలోని తనికెళ్ల సమీపంలో గల విజయ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్, నాలెడ్జ్ (టాస్క్), ఐఎంఐబీ సంయుక్తంగా గ్రీన్ స్కిల్ అకాడమీ పేరుతో జాబ్ రెడీనెస్ అనే విషయంపై మంగళవారం ఒక్కరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఆయా సంస్థల ప్రతినిధులు తమన్నా శ్వేత, విశల్ నాబోటే, ఉయ్యూరి కార్తికేయ లు విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ప్లేస్‌మెంట్, ట్రెయినింగ్ డైరెక్టర్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆయేషా తరుణమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ పారుపల్లి విజయలక్ష్మి, ప్రిన్సిపల్ చిన్నయ్య, టాస్క్ కోఆర్డినేటర్ పూసల, డీన్ శ్రీనివాస్, ఏఓ ఫరీద్ బాబా తదితరులు పాల్గొన్నారు.

శివాలయం పాలక మండలి ప్రమాణస్వీకారం



మాట్లాడుతున్న చైర్మన్ జయశ్రీ

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని శివాలయం (శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వారి ఆలయ) పాలక మండలి కమిటీని ప్రభుత్వం నియామకం చేసింది. మంగళవారం స్థానిక ఆలయంలో నిర్వహించిన సమావేశంలో ఆలయ చైర్మన్‌గా మగినం జయశ్రీ, సభ్యులుగా దూగిగం పకీరయ్య, కాజా జగన్నాధకృష్ణ, దేవరకొండ లక్ష్మణరావు, భవనం వెంకటప్పారెడ్డి, ఎక్స్ ఆఫీషియో, సభ్యులుగా ఆలయ అర్చకులు ఎస్.గోపాలకృష్ణ శర్మలతో ఆలయ ఈఓ రామకోటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. పాలకమండలి చైర్మన్ జయశ్రీ మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, మాజీ చైర్మన్ రామకృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

చలో ప్రజాభవన్‌ను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న శరత్

సత్తుపల్లిరూరల్: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమానవేతనం అందించాలని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22న తలపెట్టిన చలో ప్రజాభవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు అమర్లపూడి శరత్ పిలుపు నిచ్చారు. మంగళవారం సత్తుపల్లిలో జరిగిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా.. కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రమేష్, రవి, నాగరాజు, జయరాజు, లక్ష్మీ, రాణి, వెంకటమ్మ, జయమ్మ పాల్గొన్నారు.

నియామకం..



నియామక పత్రాలు అందుకుంటున్న రాష్ట్ర సంఘం బాధ్యులు

సత్తుపల్లిటౌన్: తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గంలో సత్తుపల్లికి చెందిన బ్రాహ్మణ సంఘం నాయకులకు ప్రాతినిధ్యం లభించింది. వరంగల్‌లో జరిగిన ఈ సమావేశంలో పట్టణానికి చెందిన తేరాల వాణి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొడిమెల అప్పారావు, ఊట్కూరి వినోదరావులు నియమితులయ్యారు. అదే విధంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదిరాజు పుల్లారావు, కొండపల్లి విజయ్‌కుమార్ నియమితులయ్యారు. వీరికి రాష్ట్ర లీగల్ అడ్వైజర్‌గా ఎం.రాము, రాష్ట్ర చైర్మన్ వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ నియామక పత్రాలు అందించారు.

ఎడతెరపిలేని వానలు.. ఊటపట్టిన పత్తి చేలు



చీమలపాడులో ఒరిగిపోయిన పత్తి పంట

కారేపల్లి: గత వారం రోజులుగా ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలకు కారేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో రైతులు వేసిన పత్తి చేన్లు ఊటపట్టాయి. సమీపంలోని వాగులు పొంగిపొర్లుతుండటంతో.. పత్తిపంట వరద ఉధృతికి కొట్టుకుపోవడంతో అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం పత్తి పంటల నష్టాన్ని సర్వే చేసి, పరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

నష్టపరిహారం అందించాలి



పెసర పంటను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

కొణిజర్ల: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పెసర పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ పేర్కొన్నారు. మంగళవారం కొణిజర్లలోని దెబ్బతిన్న రైతుల పెసర పంటలను రైతు సంఘం ప్రతినిధులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఎకరానికి రూ.25వేల వరకు పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చే వచ్చే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. కార్యక్రమంలో నాయకులు స్వర్ణ రమేష్, తండు సోమయ్య, తోటపల్లి సీతారాములు, కొమ్మినేని వెంకయ్య, తుప్పతి వెంకటేశ్వర్లు, పొట్టబత్తిని వెంకటాద్రి, వజీర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

కూలిన పాఠశాల ప్రహరీ



మల్లవరంలో కూలిన ప్రహరీని పరిశీలిస్తున్న ఎంఈఓ దామోదరప్రసాద్

తల్లాడ: మండలంలోని మల్లవరం ప్రాథమిక పాఠశాలకు చెందిన ప్రహరీ గోడ వారం నుంచి కురుస్తున్న వర్షాలకు నాని కూలిపోయింది. మంగళవారం ఉదయం 25అడుగుల పొడవు ఉన్న ప్రహరీ కూలిపోయి కనిపించిందని ఉపాధ్యాయులు తెలిపారు. విషయాన్ని తల్లాడ ఎంఈఓ ఎస్.దామోదరప్రసాద్‌కు.. హెచ్ఎం హరికృష్ణ తెలియజేయడంతో పరిశీలించారు.



కారేపల్లి: లూయిస్ డాగ్‌రే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రాఫర్లు ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బైక్ ర్యాలీలు నిర్వహించి, పలు ఆస్పత్రుల్లో పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫొటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం వారి సమస్యలపై చర్చించారు.

– సాక్షి నెట్‌వర్క్



కల్లూరులో



తల్లాడ: ఫొటో గ్రాఫర్లను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

వైరా ఫొటోగ్రాఫర్‌కు బహుమతి



అవార్డు అందుకుంటున్న నాగేశ్వరరావు

వైరా: అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జిల్లా ఫొటో, వీడియోగ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యాన ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో మంగళవారం జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వైరాకు చెందిన ముత్యాల నాగేశ్వరరావు తీసిన ఫొటోకు అవార్డు లభించింది. ఆయనకు ఖమ్మం మేయర్ నీరజ అవార్డు అందజేశారు. కాగా, నాగేశ్వరరావును కాంగ్రెస్ నాయకులు కమర్తపు మురళి, ఫొటోగ్రఫీ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు దేవర నాగరాజు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారగాని వెంకట్, కనకారావుతో పాటు తిరుపతిరావు, అశోక్ తదితరులు అభినందించారు.

‘ప్రభుత్వ ధరకే విక్రయించాలి’



మాట్లాడుతున్న మధిర ఏడీఏ విజయ్ చంద్ర

చింతకాని: ఎరువులను ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే విక్రయించాలని, అధిక ధరలకు విక్రయించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ్ చంద్ర తెలిపారు. మంగళవారం చింతకాని సొసైటీలో ఎరువుల స్టాకును పరిశీలించి మాట్లాడారు. ఎరువుల కృత్రిమ కొరతను సృష్టించకుండా రైతులకు సరిపడా ఎరువులను అందించాలన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. నానో యూరియా గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా సొసైటీలు, ఎరువుల స్టాక్ రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు, ఇన్వాయిస్‌లు, పీఓఎస్ యంత్రాలు, సేల్ రిజిస్టర్లను, స్టాక్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి మానస, సొసైటీ సీఈఓలు మారగాని శ్రీనివాసరావు, యాలముడి శ్రీనివాసరావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరత లేకుండా చూడాలి



సత్తుపల్లి: మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

వైరా/సత్తుపల్లి: రైతులకు యూరియా కొరత లేకుండా రైతులు అవసరాల మేరకు యూరియా సరఫరా చేసి రైతుల ఇబ్బందులు తొలగించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు, వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మోరంపూడి వెంకట్రావ్, బాల బుచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వైరాలో, సత్తుపల్లిలో వారు మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు పంటలన్నీ నష్టపోయారని, మరీ ముఖ్యంగా పెసర పంట రైతుల చేతికి వచ్చే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. అధికారులు పంట నష్టం అంచనాలు తయారు చేసి రైతులను ఆదుకోవాలన్నారు.

మురుగు తొలగించాలి



గంధం టవర్స్ వద్ద మురుగునీటిని పరిశీలిస్తున్న సీపీఎం శ్రేణులు

వైరా: వైరా మున్సిపాలిటీలో కొత్తగూడెం రోడ్డులో సైడ్ డ్రెయిన్ల నిర్మాణం చేపట్టి గంధం టవర్స్ వద్ద మురుగునీటి సమస్యను పరిష్కరించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం గంధం టవర్స్ వద్ద సీపీఎం ఆధ్వర్యంలో స్థానికులు నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గంధం టవర్స్ అపార్ట్‌మెంట్‌లో దాదాపు 60 కుటుంబాల వారు నివశిస్తున్నారని వారంతా వదిలిపెట్టే మురుగునీరు రోడ్డు మీదనే నిలిచి ఉండి కంపుకొడుతుందన్నారు. నాయకులు పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, వేల్పుల మైఖేల్, వాసుదేవరావు, నాగేశ్వరరావు, రాములు, చింతోజు నాగేశ్వరరావు, రాములు, కళావతి పాల్గొన్నారు

పీహెచ్‌సీ ఎదుట ‘ఆశా’ల ధర్నా



ఎర్రుపాలెం: బనిగండ్లపాడు పీహెచ్‌సీ ఎదుట ధర్నా చేస్తున్న ఆశా కార్యకర్తలు

ఎర్రుపాలెం/బోనకల్/కల్లూరు/తల్లాడ: సమస్యల పరిష్కారం కోరుతూ మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు పీహెచ్‌సీల ఎదుట ధర్నా నిర్వహించారు. ఎర్రుపాలెంలోని బనిగండ్లపాడు, బోనకల్‌లో, తల్లాడ, కల్లూరు పీహెచ్‌సీల ఆవరణలో ధర్నా నిర్వహించి పీహెచ్‌సీ వైద్యాధికారులకు వినతులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జూలై నెల పారితోషికంతో పాటు కనీస వేతనం రూ18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అంతే కాకుండా కల్లూరులో ర్యాలీగా సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సగ్గుర్తి సంజీవరావు, ఆశా వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు సమాధానం, మండల అధ్యక్షులు రాణి, ఆశ వర్కర్లు నారాయణమ్మ, సరోజిని, ప్రమీల, ఉషా, నంద్రు సుధారాణి, ధనలక్ష్మి, సంధ్యారాణి, విజయకుమారి, రమాదేవి, విజయ, ధనలక్ష్మి, కృష్ణకుమారి, ఉమాజ్యోతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 25న కలెక్టరేట్ ముట్టడి

మధిర: ఆశా కార్యకర్తలు సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో ఈనెల 25న చేపడుతున్న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు తేలప్రోలు రాధాకృష్ణ కోరారు. మధిర పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యాన ఆశా వర్కర్లు మంగళవారం ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట ధర్నానిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు, పీఎఫ్, ఈసీఎస్ అమలు, ఉద్యోగ భద్రత కోసం దశల వారీగా ఆందోళనలు చేపడుతున్నట్లు తెలిపారు.